# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 17.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 73 ॥ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

శనివారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 8-06, తదుపరి త్రయోదశి తెల్లవారుజామున 5-51 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ ఉదయం 11-49 వరకు, తదుపరి ఉత్తరాషాఢ. వర్జ్యం: రాత్రి 7-18 నుంచి రాత్రి 8-18 వరకు. రాహుకాలం: ఉదయం 9-10 నుంచి ఉదయం 10-45 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-00 నుంచి ఉదయం 7-41 వరకు. అమృతకాలం: ఉదయం 7-11 నుంచి ఉదయం 8-44 వరకు, పునర్ అమృతకాలం తెల్లవారుజామున 4-15 నుంచి తెల్లవారుజామున 5-45 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం సక్సెస్



కక్ష్యలోకి చేరిన ఈవోఎస్-08 ఉపగ్రహం

విపత్తు నిర్వహణలో ఈ శాటిలైట్ వినియోగం

› 7

నమస్తే తెలంగాణ నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# రేవంత్ చెలగాటం..రైతన్నకు సంకటం

## మాఫీ కథ మళ్లీ మొదటికి?

కొత్తగా మార్గదర్శకాల పేరిట మరో దాటవేత.. వ్యతిరేకతను తట్టుకునేందుకు మరో వ్యూహం

ఫిర్యాదులు, సూచనలకు ప్రత్యేక సర్క్యులర్ జారీ.. ఫిర్యాదుల నమోదుకు పోర్టల్‌లో అవకాశం

ఫిర్యాదులకు, పరిష్కారాలకు డెడ్‌లైన్ పెట్టని సర్కార్

బ్యాంకు నుంచి డాటా తీసుకొనే అవకాశం ఉన్నా రైతులను ముప్పతిప్పలు పెడుతున్న ప్రభుత్వం

ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై స్పష్టత కరువు

కరీంనగర్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రుణమాఫీ కథ మళ్లీ మొదటికి వచ్చింది. అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్తూ వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు రుణమాఫీ కాని రైతుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ పేరిట మరో అంకానికి తెరలేపుతున్నది. మూడు విడతల్లోనూ రుణమాఫీ జరగని రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం ఉన్నదని నిఘా వర్గాలు హెచ్చరించడంతో అప్రమత్తమైన ప్రభుత్వం.. ఫిర్యాదులు, సూచనల పేరిట తాజాగా కొత్త మార్గదర్శకాలు (సర్క్యులర్-24) జారీచేసింది. వీటిలోనూ స్పష్టత కొరవడింది. రైతులు ఎప్పటిలోగా ఫిర్యాదు చేయాలి? వాటిని అధికారులు ఎప్పటిలోగా పరిష్కరించాలి? ఇప్పటివరకు స్వీకరించిన ఫిర్యాదులను ఏమి చేస్తారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో మార్గదర్శకాల పేరిట మరోసారి దాట వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్న విమర్శలొస్తున్నాయి.

### మళ్లీ కొత్త కథ

నిజానికి రూ.2 లక్షల వరకు పంట రుణాలను అందరికీ ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆ తరువాత వాటిని మూడు దఫాలుగా మాఫీ చేస్తామంటూ మాటమార్చారు. మొదటి విడత రుణ మాఫీ జూలై 18న, రెండో విడత జూలై 30న, మూడో విడత ఆగస్టు 15న చేపట్టారు. మొదటి విడతలోనే రాష్ట్రంలో లక్షలాది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. దీంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయితే మొదటి జాబితాలో మాఫీ కాని వారికి రెండో విడతలో అవుతుందని, అప్పటివరకు ఓపిక పట్టాలంటూ అధికారులు సర్దిచెప్పడంతో రైతులు కాస్త మెత్తబడ్డారు. రెండో విడతలో కూడా తమ పేర్లు కనిపించకపోవడంతో ఫిర్యాదు చేసే రైతుల సంఖ్య పెరిగింది. దీంతో మూడో విడత వరకు › 2వ పేజీలో



## రుణమాఫీ ఎప్పుడు చేస్తరు?

### బ్యాంకు ఎదుట రైతుల నిరసన

తమకు రుణమాఫీ కాలేదంటూ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చినా.. ఇప్పటివరకు సగం మందికి కూడా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. వీరికి స్థానిక బీఆర్ఎస్ నాయకుడు భరత్ చౌహాన్, ఉట్నూర్ మాజీ సర్పంచ్ బొంత ఆశారెడ్డి మద్దతు తెలిపారు.

– ఉట్నూర్, నమస్తే తెలంగాణ

## రుణమాఫీ అందరికీ అయిందా?..

# నిరూపిస్తే రాజీనామా

- 'కొడంగల్'లో ఒక్కరితో చెప్పించినా అక్కడే లేఖ ఇస్తా
- మాఫీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్
- ఆయన చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్
- 40 వేల కోట్లు మాఫీ అని చివరికి 17 వేల కోట్లు చేశారు
- రైతులను మోసం చేసిన సీఎంపై చీటింగ్ కేసు పెట్టాలి
- మాకు రాజీనామాలు.. రేవంత్‌కు చీటింగ్ కొత్తకాదు
- రేవంత్‌రెడ్డి మానసిక పరిస్థితిపై అనుమానాలు: కేటీఆర్

రేవంత్‌రెడ్డికి అభినవ గోబెల్స్ అవార్డు ఇవ్వాలి: నిరంజన్‌రెడ్డి

రైతు భరోసా నిధులతో అరకొరగా రుణమాఫీ : కొప్పుల ఈశ్వర్

23 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగనామం: ఎర్రోళ్ల శ్రీనివాస్

నడమంత్రపు సిరితో రేవంత్ హోదా మరిచి మాటలు: బాల్క సుమన్

సీఎం హోదాలో జుగుప్సాకర మాటలా? తీరు మారకుంటే గుణపాఠం: తక్కెళ్లపల్లి

ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ పరువు తీయొద్దు: తాతా మధు

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో అందరికీ రుణమాఫీ అయినట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజకీయాలు వదిలేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ చెప్తున్న రుణమాఫీ ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. కొడంగల్‌లోని ఏ గ్రామానికైనా వెళ్దామని, వందశాతం రుణమాఫీ అయిందని ఒక్క రైతు చెప్పినా తాను అక్కడే రాజీనామా చేసి స్పీకర్‌కు లేఖ పంపిస్తానని చెప్పారు. సీఎంకు దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో రైతులకు చేసిన అతిపెద్ద ద్రోహం ఇదేనని మండిపడ్డారు. రుణమాఫీకి తొలుత రూ. 40 వేల కోట్లు, ఆ తర్వాత › 2వ పేజీలో



## రాజీవ్ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి

సెక్రటేరియట్ ఎదుట తథ్యం

మేము అధికారంలోకి రాగానే చేసి తీరుతాం: కేటీఆర్ స్పష్టీకరణ › 5



## ఎంపాక్స్ కలవరం

ఆఫ్రికా నుంచి వేగంగా ఇతర దేశాలకు వైరస్ వ్యాప్తి

స్వీడన్‌లో కలకలం.. పాక్‌లో మూడు కేసులు నమోదు › 7

గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్‌వో

## నేడు వైద్య సేవలు బంద్ › 7

కోల్‌కతా హత్యాచార ఘటనను నిరసిస్తూ 24 గంటల ఆందోళన

అత్యవసరం కాని సేవలు నిలిపివేత

## నేడు, రేపు భారీ వర్షాలు

వారం రోజులుగా పెరిగిన వేడి

మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి

22 వరకు రాష్ట్రంలో వానలు

పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ › 6


NECC National Egg Co-ordination Committee | Vencobb Chicken

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg | Retail Live Bird kg | Skin Less kg |
| --- | --- | --- | --- | --- |
| ₹ 58 | 90 | 162 | 112 | 185 |

Conditions Apply

Issued in the interest of consumers




